

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# దేశంలో జోగులాంబ 5వ శక్తిపీఠం శక్తివంతమైనది

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది
- చదువుకున్న యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం..
- విలేఖరుల సమావేశంలో రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**ఇటిక్యాల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయం ఎంతో పవిత్రమైనదని అలాగే దేశంలో ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిందని నేడు జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జోగులాంబ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రంలో గత ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోకుండా ఉద్యోగాలు కల్పించలేదని, రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆలయానికి ఆయన కుటుంబ సమేతంగా చేరుకుని ఆలయంలో ప్రత్యేకపూజ నిర్వహించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో కలిసి రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆర్కియాలజీ డిపార్టుమెంట్ వారితో సంప్రదింపులు జరిపి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా జోగులాంబ ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఇక్కడ పరిస్థితులు అన్ని తెలుసన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో నిరుద్యోగులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టపరిచి ఎన్నో ఏళ్లుగా నిర్వహించని గ్రూప్ వన్ పరీక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిందని గుర్తు చేశారు. అలాగే గ్రూప్ 2, 3, 4 ఉద్యోగాల జాబ్ క్యాలెండర్‌లను కూడా విడుదల చేశామని కొన్ని పార్టీల వారికి తెలిసిన జాబ్ క్యాలెండర్ ఎందుకని ప్రశ్నిస్తున్నారని ఖాళీల ఉద్యోగాలను గుర్తించి యువతకు తెలిసేలా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశామని దాని ప్రకారం నిరుద్యోగ యువత బాగా ప్రిపేర్ అవుతారని ఫలానా నెలలో ఫలానా ఉద్యోగాలు ఉన్నాయని నిరుద్యోగ యువతకు గుర్తుంటుందన్నారు. పదేళ్లుగా రాష్ట్రంలో టీచర్లకు ప్రమోషన్లు బదిలీలు ఉండేవి కావని మా ప్రభుత్వంలో టీచర్లకు ప్రమోషన్లు కల్పించి బదిలీలను పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల నిరుద్యోగ యువతకు నైపుణ్యం పెంచేందుకు యంగ్ ఇండియా నైపుణ్య శిక్షణ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని దేశంలోనే ఇది మొదటిదని దీని ద్వారా ప్రి జిల్లాలో కూడా నైపుణ్య శిక్షణ యూనివర్సిటీ బ్రాంచీలు ఏర్పాటు చేస్తున్నామని అలాగే 2,460కోట్ల రూపాయలతో ఐటిఐ వంటి ఇనిస్టిట్యూట్‌ల ద్వారా శిక్షణ కేంద్రాలను ఆధునీకరిస్తున్నట్లు ఉన్నత చదువులు చదువుకున్న వారికి బ్యాంకులలో, ఆర్థిక సేవా రంగాలలో ఇన్సూరెన్స్ రంగాలలో ఉద్యోగాల కల్పనకు శ్రీకారం ప్రభుత్వం తీసుకుంటుందని అలంపూర్ నియోజకవర్గంలో యువతకు కూడా సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 10 వేల మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వానిదే అన్నారు. సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, రాష్ట్ర టెలికాం సభ్యులు ఇస్మాయిల్, అలంపూర్ మార్కెట్‌యార్డు ఛైర్మన్ దొడ్డప్ప, వైస్ ఛైర్మన్ కుమార్, ఆలయ డైరెక్టర్ రాము, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



మంత్రికి బొకే అందజేసి స్వాగతం పలికిన ఎమ్మెల్యే విజయుడు



ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, కుటుంబ సభ్యులు

**ఇటిక్యాల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఆదివారం దేవి శరన్నవరాత్రులు బ్రహ్మోత్సవాలు కొనసాగుతుండగా ఆదివారం జోగులాంబ అమ్మవారిని మంత్రి కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ మర్యాదలతో మంత్రి శ్రీధర్‌బాబును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన చండీ హోమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం స్వామివారికి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. రాష్ట్ర మంత్రి జోగులాంబ అమ్మవారి ఆలయానికి దర్శనానికి హాజరు కావడంతో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రికి పూలబొకే అందించి స్వాగతం పలికారు. వీరితో పాటు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఆలయ ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, మార్కెట్ యార్డు ఛైర్మన్ దొడ్డప్ప, వైస్ ఛైర్మన్ కుమార్, ఈఓ పురందర్‌కుమార్, నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

◆ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, అక్టోబరు 06 ప్రభాతవార్త:** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విదమైన వేధింపుల వలన గానిబ్బందులు ఎదుర్కొన్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినిలు, మహిళలుఅన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహ హింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినిలు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు గురైనా, ఉద్యోగ మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్య క్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, విడియోలో పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేనివారు 8712670398కు ఫోన్ నంబర్‌కు లేదా దయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అటువంటి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## పిడిఎస్ రైస్ పట్టివేత

**నారాయణపేట టౌన్, అక్టోబరు 06 ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్‌ను పోలీసులు పట్టుకున్నారు. పిడిఎస్ రైస్ వ్యాపారం చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అభంగాపూర్ గ్రామంలో దాడులు నిర్వహించగా శివలీలశెట్టి శివప్ప అనే మహిళకు చెందిన కిరాణా షాపులో 14 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, అదే గ్రామానికి చెందిన శెట్టి శేఖర్‌శెట్టి చంద్రప్ప వ్యక్తి ఇంట్లో 2.30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్‌ఫోర్స్ రూరల్ పోలీసులుదాడులు నిర్వహించి మొత్తం16.30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి డిటి పంచనామా అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాముడు తెలిపారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

- మున్సిపాలిటిలో 1.07కోట్లతో కమ్యూనిటీ భవనాల ప్రారంభోత్సవం
- రూ.3.5కోట్లతో కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయ భవన ప్రారంభోత్సవం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మను అభివృద్ధి పనులకు ఆహ్వానిస్తాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


**కల్వకుర్తి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తిలో రూ.10కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పనులను ప్రారంభోత్సవాలు చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మున్సిపాలిటిలో 1.07కోట్లతో కమ్యూనిటీ భవనాలకు మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు, కడ్తాల్ మండల కేంద్రంలో రూ.3.5కోట్లతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేపడుతారన్నారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్‌కళాశాల, కేజీబీవీని ఇంటర్‌స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో, కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులనుమంత్రి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మను ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, సంజీవ్‌కుమార్‌యాదవ్, బాలునాయక్, పుస్తకాల రాహుల్, సంతుయాదవ్, జమ్ముల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన

**కల్వకుర్తి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 3 గంటలకు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని అక్కడ నూతనంగా ప్రారంభించిన తహసీల్దార్ కార్యాలయ భవనం, అక్కడి నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదులకు శంకుస్థాపన పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5.30గంటల వరకు కల్వకుర్తి పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాల్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సీసీ రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీని ఇంటర్ స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మంత్రి పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు. సాయంత్రం 5.45కు కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలను ప్రారంభించి అక్కడి నుంచి నేరుగా హైదరాబాద్‌కు చేరుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి ఘన సన్మానం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 06 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షులు భీమయ్యగౌడ్ ఆదివారం జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్ణికరెడ్డితో పాటు మార్కెట్ కమిటి ఛైర్మన్ సదాశివరెడ్డిలను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. సన్మాన కార్యక్రమంలో హరినారాయణభట్టడ్‌తోపాటు తదితరులు ఉన్నారు.



సదాశివరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## వాసవీ మాతకు తులాభారం

**మక్తల్, అక్టోబరు 06 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవిమాతా ఆదివారం కాత్యాయనిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిరికి నాణెములు, బెల్లం, పండ్లతో తులాభారం నిర్వహించారు. ఉదయం గణపతి ప్రార్ధన, కలశపూజ, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

# రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

◆ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



**పాన్‌గల్ అక్టోబర్ 06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం కిష్టాపూర్ గ్రామ సమీపంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంజూరు చేసిన రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో పబ్బం గడుపుతున్నారని ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వారు రమణ గట్టు మంజూరు అయ్యి సంవత్సరం గడిచినప్పటికి పనులు ప్రారంభించకపోగా జీఓ కాపీ లేదంటూ ప్రచారం చేసేవారికి ప్రభుత్వం నుంచి మంజురైనా ఉత్తర్వు కాపీని ఆయన విలేకరుల ముందు ఉంచారు. గత ప్రభుత్వం లో మంజూరు చేసుకుని శంకుస్థాపన చేసిన రామన్న గట్టు రిజర్వాయర్ పనులను ఇప్పుడున్న ప్రభుత్వం పనులు అప్పుడే ప్రారంభించి ఉంటే నేటికి దానికొక రూపం వచ్చేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా అడిగిన వెంటనే రామన్న గట్టు రిజర్వాయర్ ను మంజూరు చేశారని .. రామన్న గట్టు రిజర్వాయర్ గనుక పూర్తి చేస్తే గ్రావిటీతో పాన్‌గల్ మండలం తో పాటు కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గం లోని ఎన్నో గ్రామాలు శస్యశ్యామలంగా మారుతుందని శాశ్వతంగా రైతుల సాగునీటి కష్టాలను తీర్చే అతి పెద్ద స్కీం రామన్న గట్టు రిజర్వాయర్ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం ఇక్కడ మంత్రి కి కూడా బాధ్యత ఉంది కచ్చితంగా రామన్న గట్టు రిజర్వాయర్ ను వెంటనే నిర్మాణం చేపట్టి దానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణం చేపట్టి సాగునీరు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం గనుక నిర్లక్ష్యం చేస్తే కచ్చితంగా పాన్‌గల్ మండలం రైతాంగం తరపున బిఆర్ఎస్ పార్టీ ముందుండి ఉద్యమం చేస్తాం రామన్న గట్టు నిర్మాణం చేపట్టి సాగునీరు అందించే దాకా రైతుల తరపున పోరాడుతామన్నారు. అన్నారం సమీపంలోని (వనపర్తి కొల్లాపూర్ ప్రధాన రహదారి) గోప్లాపూర్ స్టేజ్ దగ్గర నుండి రేమద్దుల వరకు గత ప్రభుత్వం కేసీఆర్ మంజూరు చేసిన ఒక కోటి డెబ్బై నాలుగు లక్షల రూపాయలు కిష్టాపూర్, తాండ రేమద్దుల గ్రామాలలో సీసీ రోడ్డు మినహా నేటికి బీటీ రోడ్డు ను పూర్తి చేయకపోవడంపై ఆగ్రహం బిల్లులు ఎత్తుకొని పని చేయకుండా తిరుగుతున్న గుత్తేదారు జగ్గారెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహకార సంఘం సొసైటీ బ్యాంకుల్లో రెండు లక్షల రుణమాఫీలో అనేక అవతవకలు జరిగాయన్నారు. లావు వడ్లకు మద్దతు ధర ఇవ్వాలి డీ 8 కాలువ నుండి అన్నారం, దావాజిపల్లి కాలువలు పూర్తి కాకపోవడం పై రైతులు ప్రెస్ మీట్ లో దికార పార్టీ నాయకులపై ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ రైతు పక్షపాతి కాబట్టే రైతును రాజు చేసే కార్యక్రమాలు చేశారని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతును రాజు చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. ప్రజాపాలనలో ఆరు హామీల గారడితో హైడ్రా అనే డ్రామాతో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారే తప్ప ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలు, రైతులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని బైకుల పై ర్యాలీగా వెళ్లి రానున్న గట్టు పరిసరాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు శేఖర్ నాయక్ వెంకటయ్య నాయుడు వీర సాగర్, రాజేశ్వర్ రెడ్డి చంద్రు నాయక్, సుధాకర్ యాదవ్ రేమద్దులశివారెడ్డి, తెల్లిరాళ్లపల్లి శేఖర్, భాస్కర్ రెడ్డి, బాబునాయక్, కరుణాకర్, బాలస్వామి లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

● అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందని ఏఐసిసి కార్యదర్శి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కార్యకర్తలకు సూచించారు. ఉండవెల్లి మండలం తక్కశిల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా అభ్యర్థులు గెలుపొందితేనే మన గ్రామాల్లో నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందని ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. తాను గత ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ, అలంపూర్ మార్కెట్ యార్డు ఛైర్మన్ దొడ్డప్ప, వైస్ ఛైర్మన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నీలి శ్రీనివాసులు, ఇటిక్యాల మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఆసుపత్రిలో తిరుపతయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్...** జోగులాంబ అమ్మవారి ఆలయంలో రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపి మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య, జోగులాంబ దర్శనానికి హాజరు కాగా ఆలయంలో పూజలు అనంతరం గద్వాల జడ్పీ మాజీ ఛైర్మన్ సరిత భర్త తిరుపతయ్య ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే చికిత్స కోసం అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆసుపత్రికి చేరుకుని చికిత్సపొందుతున్న తిరుపతయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లను మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కోరారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



పోలీసులు పట్టుకున్న అక్రమ రేషన్ బియ్యం

**బిజినేపల్లి, అక్టోబరు 06 ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఆదివారం సాయంత్రం వెలుగొండ గేట్ సమీపంలో పోలీసులు పట్టివేశారు. వెలుగొండ గ్రామం నుండి అక్రమంగా టాటా ఏస్ ఆటోలో 17 ప్లాస్టిక్ సంచుల్లో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. టాటా ఏస్‌తో పాటు బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న భాస్కర్, రషీద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి

◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన మత్స్య సహకార సంఘం సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 06 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండలం, ఇబ్రహీంబాద్‌కు చెందిన మత్స్యకారుల సంఘం సభ్యులు సోమవారం హేమసముద్రంలో చేపలు విడిచే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మత్స్యకారులు చెరువులను నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, వారికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే చెరువులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువా కప్పిపుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కె.వెంకటయ్య, సభ్యులు ఎర్ర వెంకటయ్య, పి. వెంకటయ్య, వన్నాడ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన మాజీ జడ్పీ చైర్ పర్సన్ భర్త తిరుపతయ్య



**గద్వాల, అక్టోబర్6, ప్రభాత వార్త:** అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జెడ్పి మాజీ చైర్మన్ సరిత భర్త తిరుపతయ్య కిందపడి ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. తీవ్ర అశ్వస్థతకు గురి కావడంతో అలంపూర్ ఆసుపత్రిలో ప్రథమిక చికిత్స నిర్వహించి. మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి వెంట మాజీ జెడ్పీ చైర్మన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య వెళ్లారు. గుడిలోపాలికి వెళ్లిన కాసేపట్లో సరిత భర్త తిరుపతయ్యకు ఫిట్స్ వచ్చి తీవ్ర అస్వస్థత గురయ్యారు. అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూల్ రెఫర్ చేశారు. కర్నూల్ ఆసుపత్రి లో తిరుపతయ్య చికిత్స పొందుతున్నాడు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన కోటుకుంటనట్లు వైద్యులు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## కన్నుల పండువగా కలశాల ఊరేగింపు

**జడ్చర్ల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** జడ్చర్లలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఉదయం జడ్చర్ల నిమ్మబావిగడ్డ దగ్గర ఉన్న ఆంజనేయస్వామి గుడి నుండి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు కలశాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రజలు, భక్తులు మహిళలు పాల్గొని కన్నుల పండువగా ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీశ్రీ సకల దేవతల ఆలయంలో నాలుగో రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవికి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయం అమ్మవారికి అబిషేకాలు, సామూహిక కుంకుమార్చననిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ప్రతిరోజు బతుకమ్మ ఆడుతూ నిరంతరం భక్తులకు అల్పాహారం అందజేస్తూ వస్తున్నారు.



కలశాల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో విజేతలుగా నిలవాలి

### జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్



రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్‌కు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు

**మహబూబ్‌నగర్, అక్టోబరు 06 ప్రభాతవార్త:** ఈనెల 7,8 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఉమెన్స్ పోటీలలో పాల్గొనేందుకు స్థానిక స్టేడియం మైదానంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఉమెన్స్ బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తనలో ఉన్న నైపుణ్యాన్ని కనబర్చి రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో విజేతలుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి నసరుల్ల హైదర్, నిర్వాహక కార్యదర్శి మీర్ ఖాలేద్ అలీ, సహాయక కార్యదర్శి మహ్మద్ ఇలియాస్, సంఘం సభ్యులు ఫరూక్ మక్రం, మహబూబ్‌నగర్ బాస్కెట్ బాల్ శిక్షకుడు మహ్మద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిలిండర్ ధృవపత్రాలు అందజేత



లబ్ధిదారులకు సిలిండర్ ధృవపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**మూసాపేట, అక్టోబరు 06 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకం ధృవ పత్రాలను నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిజలాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులైన మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త రామచంద్రయ్య సాగర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రూ. 500లకే సిలిండర్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిందన్నారు. మహిళలకు ఇప్పటికే ఉచిత బస్ సౌకర్యం గెలిచిన 2 రోజులకే అమలు చేయడం జరిగిందన్నారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకు పెంచి ప్రజలకు భరోసా కల్పించామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకే ఇచ్చిన మాటప్రకారం ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి గోవర్ధన్, వి.రాంచందర్, నారాయణ, పల్లె రవిందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌పోటిలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ రంగారెడ్డి

**పెబ్బేరు అక్టోబర్, 6, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని ఈనెల 02 తేదీ న బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి జూనియర్ అథ్లెటిక్స్ పోటిలలో పెబ్బేరు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థి కౌన్సిలర్ గోపి కూతురు మీనాక్షి అండర్ 16 విభాగంలో 60 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైనటువంటి విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ ఈ.రంగారెడ్డి అభినందించారు ఎంపికైనటువంటి విద్యార్థిని ఈనెల 7,8వ తేదిలలో హనుమకొండలోని జెఎన్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పిఈటి దామోదర్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**కొత్తకోట అక్టోబర్ 06 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్ తండ్రి విశ్రాంతి ఉద్యోగి బక్క పెంటన్న వారం రోజుల క్రితం మరణించారు. అదేవిధంగా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన హమాలీ గొల్ల గాలేన్న వారం క్రితం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాలకు చేరుకుని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ఆర్గానిక్ ప్రోడక్ట్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేలు...**



ఆర్గానిక్ షాపును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే లు రావుల, ఆల

కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన కొత్త లక్ష్మణ్ స్టేజి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ప్రోడక్ట్ షాపును వనపర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. సహజ సిద్ధమైన నిత్యావసర సరుకులు ఏర్పాటు చేయడం సంతోషించతగ్గా విషయమన్నారు. ఆర్గానిక్ ప్రోడక్ట్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలనీ కస్టమర్లకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సలహాలు ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ 10 జిల్లాల బైక్ యాత్రికుడు నివాసంలో ఏర్పాటు చేసిన తేనిటీ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, మాజీ సర్పంచులు చెన్నకేశవ రెడ్డి, ఉప్పరి యాదయ్య, గ్రామ అధ్యక్షులు హోటల్‌రాజు, హలీం, రాములు యాదవ్, నర్సింహాగౌడ్, నాగన్న, సీనియర్ నాయకులు రమేష్, రెడ్డి, రవీందర్‌గౌడ్, వాకిటినర్సింహా, అంజన్న, వడ్డే నాగరాజు, మొగులయ్య, సాయిలు, కుర్మయ్య, మురళి, నక్కల చిన్న నర్సింహా, బాబు, నాగేష్ రెడ్డి, డీకే లక్ష్మణ్, బురాన్, కిరాణ్, మహేష్, వికాస్, చంద్రశేఖర్, ఒక్క గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూం ప్రారంభోత్సవం

### ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, హీరో సుమన్



ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి పుష్పంతో స్వాగతం పలుకుతున్న యజమానులు

**వనపర్తి టౌన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో నూతన ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎద్దుల కాటన్ షోరూం ఓనర్స్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి బొకే ఇచ్చి శాలువత్ ఘనంగా సన్మానించి స్వాగతం పలకడం జరిగింది. ఎమ్మెల్యే షోరూం ఓనర్స్ కు శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో సుమన్ హాజరై అభిమానుల మధ్య కులహాలంగా సందడి చేస్తూ, వారు మాట్లాడుతూ ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలు తొమ్మిదవ షోరూం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. నమ్మకదగంగా నాణ్యతలో ఎలాంటి సందేహం లేకుండా వ్యాపారం అందిస్తుంటారు. నమ్మకంగా పేద వర్గాల ప్రజలు కొనే విధంగా అందుబాటులో ధరలు ఉన్నాయి. ఈ యొక్క షోరూం వచ్చి మీకు నచ్చిన బట్టలను సెలక్ట్ చేసుకోవాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వనపర్తి జిల్లా నాయకులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం

**వీపనగండ్ల అక్టోబర్ 06 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వీపనగండ్ల మండలంలో వివిధ గ్రామాలలో కనకదుర్గమ్మ అమ్మవారి దేవత విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజు దేవి నవరాత్రి ఉత్సవాలు నాలుగోవ రోజు ఆదివారము అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గమ్మ వారు భక్తులకు అవతారం రూపంలో దర్శనం ఇచ్చినట్లు దుర్గమ్మ తల్లి ఉత్సవ కమిటీలు తెలిపాయి. ఈ సందర్భంగా భక్తులు అన్నదాన కార్యక్రమం వీపనగండ్ల మండల కేంద్రంలో హోంగార్డు అంజి ఏర్పాటు చేయగా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అదేవిధంగా భక్తులు భజన కీర్తనలు మహిళలు బొడ్డెమ్మలు కొట్టి రాత్రిపూట దుర్గమ్మ అమ్మవారి దగ్గర భక్తులను సంతోషపరిచారు. ఈ కార్యక్రమాల్లో దుర్గమ్మ అమ్మవారి కమిటీ నిర్వాహకులు నక్క విష్ణు ,మునికొండ గోపి ,వంగల వెంకటరెడ్డి, ముంత రాజు, మండ్ల వీరబాబు ,కనకదుర్గ మహిళా సంఘం భక్తులు ,వంగల తేజమ్మ ,పోతుల జ్యోతి, సునీత ,పద్మ ,ఇందిరమ్మ ,అలివేల తదితర భక్తులు కనకదుర్గమ్మ అమ్మవారి దగ్గర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం..

- గత ప్రభుత్వం నిరుద్యోగుకు ఉద్యోగాలు లేకుండా చేసింది
- త్వరలోనే ఉమ్మడి జిల్లాకు ఒక స్కిల్ డెవలప్మెంట్ కళాశాల
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

**గద్వాల అక్టోబర్ 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన పది నెలల్లోని 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దర్శనం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు హరిత హోటల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అలంపూర్ జోగులాంబ ఆలయాలను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ ఆలయ అభివృద్ధి కోసం ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారితో సంప్రదింపులు జరిపి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఎంతో లాభం చేకూర్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 సంబంధించిన ఉద్యోగ కల్పన గురించి ఎప్పటికప్పుడు తెలియజేసే విధంగా మేము తయారు చేసిన జాబ్ క్యాలెండర్ పనికొస్తుందని అన్నారుజ డిఎస్సీ పరీక్షలు నిర్వహించి వంద రోజుల లోపు రిజల్ట్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ది అని అన్నారు. ఈనెల 9,10 తేదీల్లో నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను ఉద్యోగాలు లేకుండా గురి చేస్తే కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని 2460 కోట్ల రూపాయలతో నిరుద్యోగుల కోరకు ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 10,000 మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లా కు ఒక స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయాలను త్వరలో ఓపెన్ చేస్తామన్నారు. ఆర్కాలజీ శాఖతో దేవాదాయ శాఖ తోమాట్లాడి ప్రభుత్వం తరఫున ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలోని యువతకు ప్రాధాన్యత కల్పించేందుకు నైపుణ్య కేంద్రాన్ని కోరినట్లయితే ఇక్కడ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ యువతకు బంగారు భవిష్యత్తును కల్పిస్తామన్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలిని. ఆయురారోగ్యాలతో ఉండాలని అష్ట ఐశ్వర్యాలు ఆ దేవి కలిగించాలని కష్టాలన్నీ తొలగించాలని సర్వజనులు అందరూ కూడా సంతోషంగా ఉండాలని జోగులాంబ దేవి పూజలు ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మా సహోతరుడైన సంపత్ కుమార్ ఇక్కడ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అని తెలిపారు. ఆయన తలుచుకుంటే ఏ పని అయినా అవుతుందని ఆయనకు అన్ని వేళలా ప్రభుత్వం అండదండలు ఉంటాయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, దీపక్ ప్రజ్ఞ, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, ఆలయ కమిటీచైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డన్న, ఇస్మాయిల్, సిరాజ్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో బిజెపి సభ్యుడు ఉండాలి

### భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్‌గౌడ్



గాంధీ చౌరస్తాలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబంలో ఒక పౌరుడు భారతీయ జనతా పార్టీకి సభ్యుడై ఉండేలా సభ్యత్వ కార్యక్రమం చేపట్టాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభ్యత్వ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా కొనసాగించేలా ప్రయత్నాలు కొనసాగాలంటే దేశమంతా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని విచ్చిన్న శక్తులను తరిమికొట్టెందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అధిక మొత్తంలో యువకులు బిజెపిలో సభ్యులుగా చేరి దేశ ప్రతిష్టను పెంపొందించేందుకు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకుగాను తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి సభ్యుడు పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బీజేవైఎం జిల్లా నాయకులు రాజశేఖర్ ,పోరెల్లి రాము మైనార్టీ విభాగం నాయకులు ఓబీసీ నాయకులు మహేష్ ,భూపాల్ ,అశోక్ ,గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాధ నియామకం

### మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామకం పత్రం అందజేత



నియామక పత్రం అందజేస్తున్న మంత్రి

**ఇటిక్యాల, అక్టోబరు 06 ప్రభాతవార్త :** ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన యు. రాధ బజారన్న జోగులాంబ గద్వాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం రాష్ట్ర ఐటి భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అలంపూర్‌లో ఏఐసిసి కార్యదర్శి ఛత్తీస్‌గడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తనను జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునితరావుకు, జిల్లామహిళా అధ్యక్షురాలు నాగశిరో మణికి రాధా బజారన్న ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా కొత్తగా ఎన్నికైన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి రాధా మాట్లాడుతూపార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించిన పార్టీ కోసం పని చేస్తామని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు అందించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి -యెన్నం మల్టీస్పెషాలిటీ ఓపీ సేవల ఆసుపత్రి ప్రారంభం



యెన్నం మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని యెన్నం ఆసుపత్రిలో మల్టీస్పెషాలిటీ ఓపీ సేవల ఆసుపత్రిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యెన్నం మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే వైద్య సేవలను అందిస్తుందన్నారు. ప్రతి పేదవాడికి కూడా వైద్యం అందుబాటులో ఉండేలా యెన్నం ఆసుపత్రిలో ఓపీ సేవలను ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదవారికి తక్కువ ఖర్చులతో వైద్య సేవలు అందించడానికి ముందుకొచ్చిన ఎండీ.హరికాంత్‌రెడ్డిని ఎమ్మెల్యేలు అభినందించారు. అనంతరం ఆసుపత్రి ఎండీ.యెన్నం హరికాంత్‌రెడ్డి ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు నాగర్జున, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు సంజీవ్ కుమార్‌యావ్, మట్ట వెంకటయ్యాగౌడ్, గోరటి శ్రీనివాస్, రవీందర్, బాలునాయక్, లక్ష్మి, సురేందర్‌రెడ్డి, జమ్ముల శ్రీకాంత్ ఉన్నారు.

## అన్నపూర్ణదేవీ అలంకరణలో వాసవీమాత దర్శనం

### -విశేష పూజల్లో న్యాయమూర్తి దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్06 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్న దేవీ 54వ శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. 4వరోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష పూజా కార్యక్ర మంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి మోటమర్రి సబిత మహిధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మౌనికశ్రీ విక్రమ్‌తో పాటు ఆకుతోట రాణి, మధుమోహన్ మరియు మాదం శెట్టి సునిత బాలేశ్వర్ దంపతులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు దంపతులతో పాటు ఉత్సవ కమిటీ ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగయ్య శర్మలు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.



ఉత్సవాల్లో పాల్గొన్న న్యాయమూర్తి దంపతులు



విశేష పూజల్లో న్యాయమూర్తి దంపతులను ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. అదే విధంగా ఆలయ ఆవరణలో విశేష బిల్వదల తులసి అర్చన పంచ హరతులు దోలోస్తవం పల్లకి సేవ అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించారు. అనంతరం డాక్టర్ హరిప్రియ రోహిత్‌కుమార్ ఆధ్వ ర్యంలో వెల్‌బేబి షో కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలకు బహు మతులను అందించారు. పాటలు మరియు నృత్య పోటీలు నిర్వహించారు. అనంతరం డైనమిక్ మహిళా సిండికేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నాటక ప్రదర్శన భక్తులను అలరించింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమోహన్, సూరంపల్లి రాధాకృష్ణ, కొ్రట బలరాముడు, డివి.నారాయణ, శరత్ బాబు, మిడిదొడ్డి నీలకంఠం, బిల్లకంటి నందు, సోమిశెట్టి చంద్రశేఖర్, బాదం నరేందర్, కొండూరు కిరణ్, సంబు పాండు, రాంమోహన్, ప్రమోద్, హకీం కిశోర్, గంధం ప్రసాద్, బాదం పరమేశ్వర్, మలిపెద్ది చంద్రశేఖర్, రాఘవేందర్, సాయిశంకర్, ఆకారపు రాంమోహన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వెల్దండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో 1995-96 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థులు ఆత్మీయసమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అనాటి ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘు రాములుగౌడ్, గోసుల రాములు హాజరు కావడంతో వారిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. అనాటి ఉపాధ్యాయులతో గడిపిన క్షణాలను, మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. 28సంవత్సరాల తర్వాత మిత్రులందరు ఒక్క చోటుకు చేరి కలుసుకోవడంతో ఒకరినొకరు అప్యాయతగా ప్రేమగా పలుకరించుకొని ఒకరి యోగా క్షేమాలు ఒకరు అడిగి తెలుసుకొని ఆనందోత్సవాల మధ్యగడిపారు. కార్యక్రమంలో భాగంగా 1995-96 విద్యార్థులందరు కలిసి ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడే భోజనం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డీసీపీ శ్రీనివాస్, లింగం, వీరారెడ్డి, నరసింహ, రామకృష్ణారెడ్డి, మల్లేష్, లింగం, రామకృష్ణ, రామేశ్వర్‌సింగ్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, వినోద్, లక్ష్మయ్య, రాజబాబు, అంజయ్య, లక్ష్మణ్, లాల్‌సింగ్, నవీన్, మేరాజ్, లక్ష్మయ్య, జంగయ్య, నందితా, స్వప్న, బాలమణి, అమీరా, స్వప్న, సుభాషిని, పద్మ, స్వాతితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి నిఘాలో వెంకటేశ్వర కాలనీ

### సిఐ ఆదిరెడ్డి వెల్లడి



సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్న సిఐ ఆదిరెడ్డి

**జడ్చర్ల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ ఆదిరెడ్డి తెలిపారు. కాలనీ వాసులందరూ సహకరించి, దాతల సాయంతో ఎక్కడికక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి కాలనీలోనూ ఇదే విధంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఒక్క కెమెరా 100 కళ్లతో సమానమని శాంతి భద్రతల పరిరక్షణకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత నెల రోజుల వ్యవధిలోనే జడ్చర్ల మున్సిపాలిటీలో 45 సిసి కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు సిఐ వెల్లడించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కల్వర్టు ఏర్పాటుకు నిధులు మంజూరి పట్ల గ్రామస్తుల హర్షం



కల్వర్టు పనులు చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 06 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం మల్‌రెడ్డిపల్లి గ్రామం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మల్‌రెడ్డిపల్లి నుండి మద్దూరు వెళ్లే రహధారిలో కల్వర్టు కుంగిపోవడం వల్ల రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దెబ్బతిన్న రోడ్డు దుస్థితిని చూడలేక కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు స్వచ్ఛందంగా మట్టికొట్టి తాత్కాలికంగా మరమ్మతు చేయడం జరిగింది. కల్వర్ల విషయాన్ని గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యే పర్ణికరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. నూతన కల్వర్టు నిర్మాణం కోసం రూ. 5 లక్షల నిధులు కేటాయించినట్లు గ్రామ నాయకులు చెప్పారు. కల్వర్టు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు శివకుమార్, సాయిలు, బాల్‌రాజ్, అశోక్, లాలప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెబ్బేరు అక్టోబర్ 06 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం వల్లపురెడ్డి ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు రంగానాథ్, సత్యం ,సింగన్న, ధర్మారెడ్డి లను పూర్వ విద్యార్థులు ఘనంగాసన్మానించారు. పూర్వ విద్యార్థులు పూజారి గోపి, బలపల చంద్రశేఖర్, ఉమాశంకర్, మణికంఠ మొబైల్ శివ, శ్రీనివాసులు, రమేష్, కొప్పుల దిలీప్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## కెఎల్ఐ కాలువలో యువకుడు గల్లంతు

**బిజినేపల్లి, అక్టోబరు 06 ప్రభాతవార్త :** సల్కర్‌పేట గ్రామ సమీపంలోని కెఎల్ఐ కాలువలో యువకుడు గల్లంతైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉత్తనూర్ మేఘస్వామి (25) గ్రామ సమీపంలోని పంట పొలాల వద్దకు వెళ్లాడు. పంట పొలాల పక్కనే ఉన్న కెఎల్ఐ కాలువలో చేపలు పట్టేందుకు నీటిలోకి దిగిన ఉత్తనూర్ మేతస్వామి గల్లంతయినట్లు కుటుంబీకులు తెలిపారు. యువకుడి కోసం కాలువలో ఎంత వెతికిన కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి పరిశీలించి యువకుడి కోసం వెతుకుతున్నారు. గల్లంతయిన యువకుడు శ్రీశైలంకు ఒకే ఒక కుమారుడు. సంఘటనా స్థలంలో కుటుంబీకుల రోదన పలువురిని కంటతడి పెట్టించింది.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు



**ఇటిక్యాల,అక్టోబరు 06 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో దేవి శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా నాలుగోరోజు ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సాంప్రదాయ బద్ధంగా కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్‌భాష కుటుంబ సమేతంగా ఆలయానికిచేరుకుని ఆలయ ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఈఓ పురందర్‌కుమార్ ఆధ్వర్యంలో జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**జడ్చర్ల,అక్టోబరు 06 ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆది వారం జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్స్‌లో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య మాట్లాడుతూ సమాజంలో ఎవరు ఏ రంగంలో రాణించినా దానికి పునాదులు విద్యార్థి దశలో గురువులే వేస్తారని అన్నారు. డా.ఉమ్మెంతల మహేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను సత్కరించడం వల్ల వారిపై మరింత బాధ్యత పెరిగి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతారన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, రిటైర్డ్ గెజిటెడ్ లైబ్రేరియన్ జి.జయప్రకాష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవిప్రకాష్, తెలుగు ఉపాధ్యాయులు అబ్దుల్ అలీమ్, ప్రధానోపాధ్యాయులు సుజాత, కూచి పూడి నృత్య శిక్షకురాలు బిందు మాధవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశా వళి సతీష్, పరిషత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిగుళ్లపల్లి పద్మలీల, సంతోషి కిరణ్మయి, పరిషత్ బాధ్యులు దత్తుకుమార్, కృష్ణమోహన్, జానకి రాములు, గోనెల రాధాకృష్ణ, నోముల కృష్ణయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, చక్రవర్తుల రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అలరిస్తున్న దాండియా నృత్యాలు



శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న స్వామీజీ

**ఉట్కూర్,అక్టోబరు 06 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆదివారం శ్రీశ్రీశ్రీ అంబా త్రయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు 108 అఖండ జ్యోతులు, 74 రకాల హారతులు, బ్రహ్మ ముహూర్తంలో దేవి అష్టోత్తర శత నామ కళశాభిషేకాలుజరుగుతాయి. నాలుగోరోజు అమ్మవారు కూష్మాండదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శతాచండి హోమం, లక్ష తులసిదళార్చన జరిగింది. ప్రతిరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో దాండియా నృత్యాలతో స్వామీజీ నృత్యం చేస్తూ చిన్నారులను, భక్తులను ఉత్తేజపరుస్తున్నారు. ప్రతిరోజు భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అమ్మవారితీర్థప్రసాదాలు అన్నప్రసాదంస్వీకరించారు. కార్యక్రమంలోభక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మాగనూరు విద్యార్థి ఎంపిక

**మాగనూరు,అక్టోబరు 06 ప్రభాత వార్త:** మాగనూరు మండలం కొత్త పల్లి గ్రామానికి చెందిన తారేష్ 10వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపి యన్‌షిప్ పోటీలకు గాను నారా యణపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 18 సంవత్సరాలు విభాగంలో తారేష్ 60 మీటర్ల రన్నింగ్‌లో, లాంగ్ జంప్‌లో మొదట స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, ఈ నెల 7,8వ తేదీలో హనుమకొండలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోటీలలో మన నారాయణపేట జిల్లా తరపున పాల్గొనడం జరుగుతుందని ఫిజికల్ డైరెక్టర్ రాకేష్‌శర్మ తెలిపారు.

## రెండు దశాబ్దాల కలయిక

### కొడంగల్ బిసి గురుకుల పాఠశాల 2003,04 బ్యాచ్ అపూర్వ సమ్మేళనం



**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 06 ప్రభాతవార్త :** కొడంగల్ బిసి గురుకుల పాఠశాలలో 2003,04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు, నాటి గురువులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మహబూబ్‌నగర్ పరిధిలోని అప్పన్నపల్లి జుబ్లిహిల్స్‌లో అందరూ సమావేశమై నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సాదక బాధకాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చదువు చెప్పిన గురు వులకు పాదాభివందనం చేస్తూ ఘనంగా సత్కరించారు. గురువులను, సామాజిక బాధ్యతగా మరిచి పోకుండా సత్కరించుకోవడం నేటి తరానికి ఆదర్శమని హాజరైన నాటి గురువులు సందేశమిచ్చారు. కార్య క్రమంలో కొడంగల్ బిసి గురుకుల వ్యవస్థాపక ప్రిన్సిపాల్ కేశవులు,పూర్వ ప్రిన్సిపాల్ జోగిరెడ్డి, ఎటిపి నాగేశ్వర్,ప్రస్తుత ట్రైబల్ వెల్ఫేర్ పెద్దమందడిజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఉపాధ్యా యులు రామరంగాచార్య, భీమయ్య, బస్వరాజు, అంజయ్య, రామయ్య పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ రాంబాబు

**కొత్తకోట అక్టోబర్ 06 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసన్ని ఇస్తుందని ప్రతి ఒక్కరికి క్రీడలు చాలా ముఖ్యమని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు అన్నారు. ఆదివారం ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో దసరా టోర్ని పోటీలను ప్రారంభించారు. కొత్తకోటలో వెలసిన వాకింగ్ క్లబ్,క్రికెట్ క్లబ్‌ల ద్వారా అందరికీ ఆరోగ్యం పంచుతూ చక్కని గుర్తింపు పొందిన క్లబ్ సభ్యులను సీఐ అభినందించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆటలు ఆరోగ్యాన్ని పెంచుతూ క్రమశిక్షణ ,స్నేహితుల సంబంధాలు మెరుగు పడుతూ ఉండడం జరుగుతుందని చెప్పారు. ముందుగా సీఐ కి సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. అనంతరం ఆరోగ్య క్లబ్ వ్యవస్థాపకులు శేఖర్ గౌడ్ మాటా డుతూ మొత్తం 9 టీమ్‌లు వచ్చాయని ఈ టోర్నీలో అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి టోర్నీ విజయవంతముగా ముగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, సభ్యులు గుంత శివ, రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, బాలకృష్ణ, నవీన్,కృష్ణ, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌వేర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**భూత్పూర్,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** భూత్పూర్ మండల కాంగ్రెస్ కార్యకర్త కాళ్ల రమేష్ భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసుకుని నిర్వ హించే ఫుట్‌వేర్ షాపును దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొల్గర నర్సింహ్మారెడ్డి,గోవర్ధన్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజారు పరుశురాం, యాదయ్య(జగన్), దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,కోరె పవన్,శివరాములు,వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ అమిస్తాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముత్యాల ఎర్ర బాలప్ప మనుమరాలి పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## అమరజీవి లక్ష్మి దేవమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త:** ఇటీవలే మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీ దేవమ్మకి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాళులు అర్పించారు.ఆదివారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి మండపంలో ఏర్పాటు చేసిన పాల్గొన్న ఆయన అమరజీవి లక్ష్మీదేవమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. పార్టీ అభ్యున్నతికి లక్ష్మీ దేవి అమ్మ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

◆ పూజలో పాల్గొన్న ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి



బీచుపల్లిలో పూజలు చేసిన ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఇటిక్యాల,అక్టోబరు 06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం నాగర్‌కర్నూల్ ఎపార్లమెంట్ సభ్యులు మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ విష్ణు వర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో ఈఓ రామన్‌గౌడ్, అర్చకులు వారికి స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎంపి మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్, బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకు నేందుకు హాజరు కాగా ఆలయం వద్ద ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, రుక్మానందరెడ్డి, అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగులరవి, లక్ష్మినారాయణరెడ్డి తదితరులు వారికి స్వాగతం పలికారు.పూజల అనంతరం ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి జోగులాంబ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దర్శనానికి వెళ తుండగా ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, రుక్మానందరెడ్డి,జోగులరవి, లక్ష్మీనారాయణరెడ్డి, కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికి క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారు అక్కడి నుండి జోగులాంబ ఆలయానికి బయలుదేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజ్‌కుమార్, మెడికల్ మద్దిలేటి యాదవ్, కొండపేట నరసింహులు యాదవ్,ప్రభాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ఆయాగ్రామాలనాయకులు,కార్యకర్తలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించాలి

◆ ఏర్పాట్లలో ఎక్కడ ఇబ్బందులు రానీయొద్దు ◆ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



బాలుర జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 06 ప్రభాతవార్త :** బతుకమ్మ సంబరాలు అద్భుతంగా నిర్వహించాలని ఏర్పాట్లు అదిరిపోవాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అధికారులకు సూచించారు. గత ఏర్పాట్ల కంటే మెండుగా, బతుకమ్మ సంబరాలకు అక్కా, చెల్లెళ్లకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వకూడదని తెలిపారు. ఆదివారం బాలుర జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలకు ప్రాంగణాన్ని పరిశీలించారు. నవరాత్రి ముగింపు ఉత్సవాలు కన్నుల పండుగగా జరిపించాలని ఏర్పాట్లలో లోటు ఉండకూడదని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్, లక్ష్మణ్ యాదవ్, యాదయ్య, ఏఈ ఇతరులు, పెద్దలు ఉన్నారు.

## గుంతలమయంగా మల్కిమియాన్‌పల్లి రహదారి



గుంతల మయంగా మారిన అలమాయపల్లి , మల్కిమియాన్‌పల్లి ప్రధాన రహదారి

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 06 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రోడ్డు మీద తండా కూడలి నుండి అలమాయపలి, మల్కిమియాన్‌పల్లి అప్పారెడ్డి,సలకలాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో కూడి ప్రమాదకరంగా మారింది దితో ఆయా గ్రామాలతో పాటు ఈర్లతాండ ,నీల బండ తండా ,దేవా బండ తాండ, వసరాం తాండ,ఆయా గ్రామాలు తండాలకు బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. అలమాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మూడేళ్ల క్రితం ప్రభుత్వము గోదాములను ఏర్పాటు చేసింది. దీంతో ప్రతిరోజు బియ్యం లోడులతో వెళ్లే లారీలతో ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది గతంలో ఈ రహదారిని పనికి ఆహార పథకంలో చేపట్టడంతో పనులు నాసిరకంగా ఉండడం వల్ల రోడ్డు పై ఎక్కడికక్కడ గుంతలు పడిపోయాయి ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి బియ్యం రవాణా చేయడానికి వెళ్లే లారీల కొరకు ప్రత్యేకంగా రహదారితో పాటు ఉన్న దారిని సీసీ రోడ్డు తో ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు. గుంతల మయంగామారిన రోడ్డువల్ల వాహనదారులు బాటసారిలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవు తున్నారని ప్రజా ప్రతినిధులు అధికారులు వెంబడి స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## బిజెపితోనే సుస్థిర పాలన సాధ్యం

◆ బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి ◆ ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు



గోపన్‌పల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,అక్టోబరు 06 ప్రభాతవార్త:** బిజెపితోనే సుస్థిరపాలన సాధ్యమవుతుందని దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం గోపన్ పల్లిలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కొండ ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం అభివృద్ధితో బిజెపి ప్రభుత్వం ఆదరణతో ముందుకు వెళుతుందన్నారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ వచ్చే విధంగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ఊపందుకునేలా ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ సభ్యత్వ సహ ప్రముఖ్ నారాయణరెడ్డి, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి దేవన్నసాగర్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, బిజెవైఎం అధ్యక్షుడు కోట్ల విజయ్, నాయకులు ఉప్పరి రమేష్, ఉప్పరి సూరి, చిన్న వెంకటేష్, దేవ్, మదన్‌రెడ్డి, రాములుసాగర్, నవీన్, శివలతో పాటు గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా పాలనతో ప్రజలకు కొండంత ధైర్యం

### సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీలో జిల్లెల ఆదిత్యరెడ్డి



రైతులకు చెక్కుల పంపిణీ చేస్తున్న జిల్లెల ఆదిత్య రెడ్డి

**పెబ్బేరు అక్టోబర్ 06 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బాధ్యత కుటుంబ సభ్యులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి ఎఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకల వెంకట్ రాములు యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేయడం జరిగింది. చెక్కులు అందుకున్న వారిలోఎం.మణెమ్మ పెబ్బేరు 60000 రూ జయమ్మ హైదారాబాద్ 19000/- రూ ఎం.నారమ్మ గుమ్మడం తాండ 23000 రూపాయలను ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ధైర్యాన్ని, భరోసాని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమపథకాలతో ప్రజల మనసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిరస్థాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, మాజీ సర్పంచ్ సూగుర్ రాజశేఖర్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, ఈశ్వర్ రెడ్డి ఆశన్న నాయుడు, వాసుదేవరెడ్డి బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గుర్రం గద్ద రాజురెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాజు నాయక్, ఆనంద్ సాగర్ విజయ్ గౌడ్ పాతపల్లి చంద్రశేఖర్, బోట్టుశ్రీను, శంకర్, మెతిలాల్ ,పి అనిల్, నరేష్, గంధంఅంజి, వెంకటేష్ సాగర్, హేమంత్ సాగర్, కేశవ్, రాజా గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.రాము నాయక్

**కోయిల్‌కొండ,అక్టోబరు 06 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు అన్నింటిని వెంటనే ఎత్తివేయాలని జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎం.రామునాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో విలేఖరులతో మాట్లాడుతూ స్వరాష్ట్ర రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు తమ ఉద్యోగాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమంలో పాల్గొని పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర సాధన కోసం నాడు 2011 సంవత్సరంలో స్వరాష్ట్రం కోసం ఉద్యమకారులు ఉద్యమాన్ని ఉధృతం చేసినందుకు 28 మందికి నోటీసులు రావడం చాలా బాధాకరమని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామునాయక్ అన్నారు. అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులపై పెట్టిన కేసులు అన్నింటిని ఎత్తివేస్తామని చెప్పిన జిల్లాలోని 28 మందికి కోర్టు ద్వారా నోటీసులు రావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించి స్వరాష్ట్ర సాధన కోసంఉద్యమం చేసిన ఉద్యమకారులపై పెట్టిన కేసులు అన్నింటిని వెంటనే ఎత్తివేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి రాజునాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా దేవి అవతారంలో అమ్మవారు

**పెబ్బేరు అక్టోబర్ 06 ప్రభాతవార్త :** ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు 4వ రోజు ఆదివారం లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా ఆలయ పూజారి కిట్టుస్వామి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సభ్యులు

## రూ. 6.66.66,666,66తో అమ్మవారికి అలంకరణ..

మహబూబ్‌నగర్ కన్యకాపరమేశ్వరి ఆలయానికి క్యూ కట్టిన భక్తులు



**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 06 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారిని వివిధ అలంకరణలో పూజిస్తున్నారు. మహిళలు బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా ఆడిపాడుతున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని రూ. 66 కోట్ల 66లక్షల 66వేల666.66తో అలంకరించారు. గత కొన్ని ఏళ్లుగాఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించడం ఆనవాయితీగా కొనసాగుతున్న ది. అందులోభాగంగానే అమ్మవారిని కరెన్సీనోట్లతో అలంకరించినట్లు సభ్యులు తెలిపారు. దీంతో అమ్మవారిని చూసితరించేందుకుభక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్నిరకాలఏర్పాట్లు చేసినట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండావెంకటేశ్వర్లు, కార్యదర్శి మిర్యాల వేణుగోపాల్, కోశాధికారి తల్లం నాగరాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అమిస్తాపూర్‌లో అన్నపూర్ణాదేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల, మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్‌లో వెలసిన జ్ఞాన సరస్వతీ ఆలయంలో దుర్గా శరన్నవరాత్రుల్లో భాగంగా నల్గో రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారిని ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంట మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు మూష సాయిలు,మూష బాలస్వామి,మేకల సత్య నారాయణ,రామకృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రిపోర్టరుకు పరామర్శ



రిపోర్టరుకుపరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కో ఆర్డినేటర్ జిల్లా ఆదిత్యరెడ్డి

**వనపర్తి టౌన్ అక్టోబర్06 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలో పనిచేస్తున్న ఆంధ్రజ్యోతి టౌన్ రిపోర్టర్ కొద్ది రోజుల క్రితం బైక్ పై అదుపుతప్పి కింద పడిపోవడంతో ఎడమకాలు విరిగిపోయింది. తెలుసుకున్న వనపర్తి జిల్లా ఏఐసీసీ కో ఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం త్వంగా కోలుకోవాలి,మనోధైర్యంగా ఉండాలి, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా చుసుకుంటుంది అని భరోసానిచ్చారు. అయినా వెంట ఎక్స్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బి కృష్ణ కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిర రాములు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, గడ్డం వినోద్, ప్రవీణ్ కుమార్ చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిన్నచింతకుంట,అక్టోబరు 06 ప్రభాతవార్త:** పదవ తరగతి వరకు కలిసికట్టుగా చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003,04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోటికి చేరుకుని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థితికి చేర్చిన గురువులను సన్మానించి వారి దీవెనలను అందుకున్నారు.ఆనాటి ఉపాధ్యాయులైనమార్కండేయులు, రఫీయొద్దిన్, బాలరాజు, బాలనారాయణ, సత్యం, ఈశ్వర్‌లాల్, సోలెమానులను శాలువా, పూలమాలలతో సత్కరించి వారి విలువైన సందేశాన్ని విన్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని నేడు వారి స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌కు సన్మానం

**వనపర్తి టౌన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రియాజ్ వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్ శనివారం ఘనంగా సన్మానించారు. గ్రంథాలయ ఆవరణలో ఈ సందర్భంగా మొక్కలను నాటారు. పాఠకులతో సమావేశమై గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శంకర్ గజ్జి లోని పాత గ్రంథాలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచులు జయరాం సాగర్, వాల్మీకి నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ ఉస్మాన్,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

